క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో



పరిసరాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో వరలక్ష్మి

మానకొండూర్: మండల కేంద్రంలోని ఒకటో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో వరలక్ష్మి గురువారం పరిశీలించారు. నీటి సౌకర్యం కల్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నవీన్‌కుమార్‌కు సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో కిరణ్‌కుమార్, గ్రామ కార్యదర్శి రేవంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర సందర్శన



కేంద్రీయ విద్యాలయం వద్ద విద్యార్థులు

మానకొండూర్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం పీఎం శ్రీలో భాగంగా ఇతర పాఠశాలల పరిశీలనలో (ట్విన్నింగ్)భాగంగా అల్గునూర్‌లోని కేంద్రీయ విద్యాలయాన్ని సందర్శించారు. కేంద్రీయ విద్యాలయం సిలబస్, పరీక్షా విధానం, వివిధ రకాల ల్యాబొరేటరీలు, బడి తోటలు, పరిశీలించారు. ఉన్నత ప్రమాణాలతో కొనసాగుతున్న పాఠశాల విధానం, ఉపాధ్యాయులు బోధన తీరును విద్యార్థులు పరిశీలించి వివిధ విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మానేరు డ్యామ్, ఆర్టీఐ ట్రాఫిక్‌స్కూల్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కమిటీ



ఎన్నికైన సభ్యులు

మానకొండూరు: మానకొండూరు గ్రామ పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం గురువారం నిర్వహించారు. అనంతరం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాజర్ల రాజు, కార్యదర్శిగా గుపాల జగదీశ్వర్ ఉపాధ్యక్షులుగా ఎలుకపల్లి మల్లవ్వ, గడ్డం శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా గోనె రాజమ్మ, కోశాధికారి వాసాల రేణుక కమిటీ సభ్యులుగా యూసుఫ్, మొగిలిపాక శంకర్, ఆరెపల్లి కృష్ణహరి, కొండ్ర లక్ష్మణ్, వెంకటేశ్, సవిత, సరోజన ఎన్నికయ్యారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చిగురుమామిడి: మండల కేంద్రంలోని మాల, ఉపకులాలకు చెందిన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు లేవని పొంబండ వద్ద ఉన్న ప్రభుత్వ భూమి రెండు గుంటలు చొప్పున కేటాయించాలని కోరుతూ గురువారం తహసీల్దార్ ఎం రమేశ్‌కు మాల సంఘం ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారినుంచి స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఎస్సీ వర్గీకరణతో నష్టపోయిన కులానికి భూమి పంపిణీ చేయాలని విన్నవించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జాతీయ మాల మహానాడు కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి సదానందం, సంఘం నాయకులు సదికుమార్, పోచయ్య, శ్రీనివాస్, రాజయ్య, ధర్మేందర్, సదానందం, మొగిలయ్య, సంపత్, లస్మయ్య తదితరులున్నారు.

క్షీరాభిషేకం



గంగాధర: మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు అంబేడ్కర్ విగ్రహం పట్ల గురువారం చూపించిన వైఖరికి నిరసనగా అంబేడ్కర్ సంఘం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలను విగ్రహం గద్దెకు కట్టి క్షీరాభిషేకం చేశారని కనీసం విగ్రహంపై ఉన్న పాత పూలదండలు తీసి కొత్త దండలు వేయలేదని విమర్శించారు.

నాణ్యమైన విత్తనాలతోనే దిగుబడి

చొప్పదండి: నాణ్యమైన విత్తనాలే రైతులకు ఆపన్న హస్తమని, నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి మరింత పెరగాల్సిన అవసరముందని కరీంనగర్ వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి. రాంప్రసాద్ అన్నారు. మండలంలోని కొలిమికుంటలో నాణ్యమైన విత్తనం, రైతన్నకు ఆపన్న హస్తం అనే కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన క్షేత్రంలో నాటిన వరి పైరును శాస్త్రవేత్తలతో కలిసి పర్యటించారు. క్వాలిటీ సీడ్స్ ఇన్ ఎవ్రీ విలేజ్ అనే పథకంలో భాగంగా రెవెన్యూ గ్రామానికి ముగ్గురు రైతుల క్షేత్రాల్లో విత్తనాలు నాటామని తెలిపారు. కొలిమికుంటలో జేజీఎల్ – 24423 రకం విత్తనం సాగు చేయించామన్నారు. పంటలో బెరుకులు తీసివేయాలని రైతులకు సూచించారు. ఆకుముడుతను గమనించామని, నివారణకు సూచించిన మందులు పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ జి. ఉషారాణి, ఇ. ఉమారాణి, ఏవో వంశీకృష్ణ, ఏఈవో రమ్య జోత్స్న, తిరుపతి, అశోక్, కొమురయ్య పాల్గొన్నారు.



చొప్పదండి: కొలిమికుంటలో వరి పైరు పరిశీలిస్తున్న అధికారులు

గన్నేరువరం: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గ్రామంలో విత్తనోత్పత్తిని ప్రోత్సహించేందుకు గ్రామగ్రామాల నాణ్యమైన విత్తనంలో భాగంగా గుండ్లపల్లిలో నాణ్యమైన విత్తనం..రైతన్నకు ఆపన్న హస్తం కార్యక్రమం చేపట్టారు. రాంప్రసాద్, శాస్త్రవేత్తలు ఉషారాణి, ఉమారాణి పాల్గొన్నారు. ప్రతీ రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు పరిశోధన కేంద్రాల్లో అభివృద్ధి చేసిన విత్తనాన్ని సరఫరా చేసి, విత్తనోత్పత్తిని గ్రామంలోనే ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. అనంతరం గ్రామంలోని వరి క్షేత్రాలను పరిశీలించి, బెరుకులు తీసివేయాలని సూచించారు. అకుముడత నివారణకు సూచించిన మందులు పిచికారీ చేయాలని తెలిపారు. మండల వ్యవసాయశాఖ అధికారి కిరణ్మయి, ఏఈవో కీర్తి, రైతులు లక్ష్మారెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

ఇల్లందకుంట: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు పరిశోధనా కేంద్రాల నుంచి నాణ్యమైన విత్తనాలను సరఫరా చేస్తూ రైతులను ప్రోత్సహించడంలో భాగంగా మండలంలోని సిరిసేడు, వంతడ్పుల గ్రామాలలో వరి క్షేత్రాలను పరిశీలించి బెరుకులు తీసివేయాలని రాంప్రసాద్ రైతులకు సూచించారు. శాస్త్రవేత్తలు డా.జి ఉషారాణి, ఉమారాణి, బీజేపీ జిల్లాఅధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారిమమత,రాకేశ్, రైతులు బైరెడ్డి రమణారెడ్డి, దేవేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



చిగురుమామిడి: సుందరగిరిలో శాస్త్రవేత్త రాజేశ్, వ్యవసాయశాఖ అధికారులు

చిగురుమామిడి: రైతులు ప్రతీ సీజన్‌లో నాణ్యమైన విత్తనాలు వాడితే దిగుబడి పెరుగుతుందని జగిత్యాల జిల్లా పొలాస శాస్త్రవేత్త కె.రాజేశ్ అన్నారు. మండలంలోని చిన్నముల్కనూర్, సుందరగిరి, రేకొండ గ్రామాల్లో వరి, పెసర పంటలను స్థానిక వ్యవసాయశాఖ అధికారి, ఏఈవోలతో కలిసి పరిశీలించారు. ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటగా కూరగాయలు, చుట్టూ పండ్ల మొక్కలు పెంచితే అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. ప్రతి రైతు తప్పని సరిగా పాడిపశువులను పెంచుకోవాలని, సమగ్ర, సుస్థిర వ్యవసాయ విధానం పాటించాలని కోరారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. వెంట మానకొండూర్ డివిజన్ ఏ డీఏ ఎస్ శ్రీధర్, ఏఓ రమ్యశ్రీ, ఏఈఓలు అఖిల, అంజలి, సాయి, ప్రణయ్,ఫరీదు, రైతులు శ్రీని వాస్‌రెడ్డి, పైడిపెల్లి కనుకయ్య, గంద్రతి మల్లయ్య, సంతోష్ పలువురు ఉన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న టీచర్లు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

చొప్పదండి: మండంలోని రుక్మాపూర్ శివారు సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ స్కూల్ విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కరీంనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్–17 బాక్సింగ్ పోటీల్లో డి.వర్షిత్ బంగారు పతకం సాధించాడు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్–19 బాక్సింగ్ పోటీల్లో విజయ కుమార్, నరేశ్, సంజీవ్, సారూప్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ కాళహస్తి, పీఈటీలు అభినందించారు.



ఉపాధ్యాయులతో ఎంఈవో రామయ్య

గన్నేరువరం: కరీంనగర్‌లో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి ఎఫ్‌ఎల్‌ఎన్ టీఎల్‌ఎం మేళాలో మండలం నుంచి పది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గునుకులకొండాపూర్ ప్రభుత్వ పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు సమత ప్రతిభ కనబరించి మొదటి స్థానం, ఇంగ్లిష్ టీచర్ ఎస్ శ్రీలత ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఎంఈవో రామయ్య తెలిపారు. అనంతరం టీచర్లకు అభినందనలు తెలియజేశారు.

విలాసాగర్‌లో కార్డన్ సెర్చ్

జమ్మికుంట: గ్రామ ప్రజలను అప్రమత్తం చేస్తూ అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని హుజూరాబాద్ డివిజన్ ఏసీపీ మాధవి అన్నారు. గురువారం తెల్లవారుజామున మండలంలోని విలాసాగర్ గ్రామంలో జమ్మికుంట టౌన్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్, సబ్ డివిజన్ పోలీసులతో కలిసి ప్రోగ్రాం నిర్వహించారు. గంజాయి, మత్తుపదార్థాలకు యువత బానిసకావొద్దని, సైబర్ నేరగాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంటింటి సోదాలు చేసి అనుమానితులను ప్రశ్నించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న 18 ట్రాక్టర్లు, అనుమతిలేని 14 ట్రాక్టర్లను సీజ్ చేసి జమ్మికుంట రూరల్‌పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు, స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీపీ మాధవి, సీఐలు

బీజేపీ నాయకుల స్వచ్ఛభారత్

హుజూరాబాద్: ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం పురస్కరించుకొని బీజేపీ నాయకులు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. మోదీ స్వచ్ఛభారత్ పిలుపుతో దేశవ్యాప్తంగా విప్లవాత్మక మార్పు వచ్చిందన్నారు. మోదీ పాలన ప్రపంచ దేశాలకు దిక్సూచిగా మారిందన్నారు.

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట శ్రీమానసాదేవి ఆలయం వద్ద బీజేపీ నాయకులు స్వచ్ఛ భారత్ నిర్వహించారు. కార్యక్రమానికి సేవాపక్షం మండల కన్వీనర్ ఏలేటి చంద్రారెడ్డి హాజరయ్యారు. సేవా పక్షం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు పాల్గొనాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు నికేశ్, మచ్చ బాలరాజ్, ఏలేటి శేఖర్‌రెడ్డి, పుల్లెల జగన్మోహన్, సందవేని ప్రశాంత్, కూన లక్ష్మణ్, జాడిగపు వినయ్, కల్లెపల్లి మల్లయ్య, పురంశెట్టి మంజుల, కాల్లెపెల్లి గంగవ్వ పాల్గొన్నారు.

వీణవంక: గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. వల్బాపూర్ గ్రామంలో మాట్లాడారు. కేంద్రం నిధులను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంటుందని, నిరుద్యోగ సమస్యను విస్మరిస్తుందని మండిపడ్డారు. ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వల్బాపూర్ అంగన్‌వాడీ కేంద్రం గోడ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షుడు నరేశ్ గౌడ్, కార్యదర్శి నరసింహారాజు, రవీందర్, దాసరి భాస్కర్, మారముల్ల కొంరయ్య, ఆడిచర్ల రాజు, పర్లపల్లి స్వామి, ఉడుత కుమార్, కొండాల్‌రెడ్డి, మహేశ్, సత్యానారాయణ, సదానందం ఉన్నారు.



ఖాసీంపేటలో చెత్తను తొలగిస్తున్న నాయకులు

ఇల్లందకుంట: పరిసరాల శుభ్రత అందరి బాధ్యత అని కృష్ణారెడ్డి అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో సేవాపక్షం అభియాన్‌లో భాగంగా తహసీల్దార్ కార్యాలయ ఆవరణ, గరుడ చౌరస్తాలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. పరిశుభ్ర భారతావని ధ్యేయంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ కు ప్రధానిమోదీ పిలుపునిచ్చారని పేర్కొన్నారు. జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, సేవాపక్షం కన్వీనర్ గుత్తికొండ రాంబాబు, కో కన్వీనర్లు తాళ్ల పాపిరెడ్డి, మట్ట పవన్‌రెడ్డి, కొత్త శ్రీనివాస్, రావుల విజయ్‌బాబు, ఇంగ్లే రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్‌తో తెలంగాణ రాలేదు'

సప్తగిరికాలనీ(కరీంనగర్): కేసీఆర్‌తో తెలంగాణ రాష్ట్రం రాలేదని, తెలంగాణ ఉద్యమాన్ని సైతం కేసీఆర్ ప్రారంభించలేదని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. గురువారం కరీంనగర్‌లోని ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పదేళ్ల పరిపాలన చేపట్టి ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు తెలంగాణ ప్రజలపై మోపారని అన్నారు. కేసీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావు, కేటీఆర్, కవిత తదితర మంత్రుల ద్వారా లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతుందన్నారు. ఈ సమావేశంలో చిగిరి శ్రీధర్, కొంపల్లి రవీందర్, సీహెచ్.రవీందర్, గజ్జల రవీందర్, నల్లాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొరివి వేణుగోపాల్

ప్రభుత్వ పాఠశాలల్లో విభిన్న పద్ధతుల్లో బోధన

కరీంనగర్: ప్రస్తుత కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విభిన్న పద్ధతులనుసరించి విద్యాబోధన చేస్తున్నామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయులు వివిధ సబ్జెక్టుల వారీగా తయారుచేసిన టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్‌ను జిల్లా స్థాయికి ఎంపిక చేసి గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయిమేళాను సందర్శించారు. తక్కువ ఖరీదుతో విద్యార్థులకు ఎక్కువ జ్ఞానం పెంపొందించే ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ మేళాలో ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా 200 నమూనాలను వీడియో రూపంలో ప్రదర్శిస్తూ విద్యార్థులకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన ఉపాధ్యాయులు

తెలుగు సబ్జెక్టు సమత(గునుకుల కొండాపూర్), ఆంగ్లం నుంచి సంతోష్‌కుమార్ (ఆముదాలపల్లి), గణితం నుంచి సాయికుమార్ (మల్కాపూర్), పరిసరాల విజ్ఞానం నుంచి కె.రాము (లింగాపూర్), ఉర్దూ సబ్జెక్టు నుంచి బేగం (ముకరంపుర).

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న మల్లేశ్

ఇల్లందకుంట: మండలంలోని రాచపల్లి గ్రామంలో ప్రకృతి వనం కూడలి వద్ద రూ.1.5 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మూడెత్తుల మల్లేశ్ గురువారం ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్‌బాబు కృషితో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు ప్రణవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి శిక్ష

కరీంనగర్ క్రైం: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన ఇద్దరికి కరీంనగర్ కోర్టు ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వీస్ చేయాలని తీర్పునిచ్చింది. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన వంతడుపుల రాజేశ్, సోనాకుల్ల కృష్ణలు ఇటీవల మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడ్డారు. వీరిని గురువారం కోర్టులో హాజరు పర్చగా మూడు రోజులు కమ్యూనిటీ సర్వీస్ కింద ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వీస్ చేయాలని కోర్టు ఆదేశించినట్లు సీఐ తెలిపారు.

26న జాతీయ ప్రజాస్వామిక లౌకిక కూటమి ఆవిర్భావ సభ

విద్యానగర్(కరీంనగర్): ప్రస్తుత రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా జాతీయ ప్రజాస్వామిక లౌకిక కూటమి ఏర్పాటు చేసినట్లు దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు కృష్ణ స్వరూప్ అన్నారు. గురువారం కరీంనగర్‌లోని ప్రైవేట్ హోటల్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకత్వంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీలు, కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లౌకిక కూటమి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కూటమి ఆవిర్భావ సభ ఈనెల 26న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు వివరించారు. దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

విద్యానగర్(కరీంనగర్): రాష్ట్రంలోని గిరిజన తెగలు తమ హక్కుల సాధనకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ బీమా సాహెబ్ అన్నారు. సేవాలాల్ వార్షికోత్సవం పురస్కరించుకొని గురువారం కరీంనగర్‌లోని తెలంగాణచౌక్‌లో జెండా ఎగురవేసి మాట్లాడారు.



రామడుగు: వెదిర గ్రామ పరిధిలోని వివేకానంద చౌరస్తా వద్ద చేతిపంపు నిరుపయోగంగా ఉంది. చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోయింది. చౌరస్తా నుంచి నిత్యం వందలాది మంది జగిత్యాల, కరీంనగర్, రామడుగు, గోపాల్‌రావుపేట, పెగడపల్లి, గొల్లపల్లి వరకు ప్రయాణం చేస్తుంటారు. వీరికి చేతిపంపు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సంబంధిత అధికారులు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజేశ్వర్రి, ఎంపీడీవో, రామడుగు సెల్ నంబర్: 92814 82697

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలి



పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని సింధూను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని మెట్టుపల్లి సింధూ చేతిరాత పోటీల్లో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం అభినందించారు. కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక చొరవతో పోటీలు నిర్వహించారు. చేతిరాతతో విద్యార్థులు విధిరాతను మార్చుకోవచ్చని, చదువుతో పాటు నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినికి నగదు ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, పెరుమాండ్ల గంగయ్యా గౌడ్, ముద్దసాని రంగయ్య, గుర్రం రాజేందర్ డ్డి, ఉపాధ్యాయులు భబిత, పల్లవి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



గడ్డిని తొలగిస్తున్న కమిషనర్, అధికారులు, సిబ్బంది



గంగాధర: పారిశుధ్య కార్మికులకు సన్మానం

స్వచ్ఛతాహీ సేవా

జమ్మికుంట: పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా పరిసరాలను శుభ్రం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న పార్క్‌లో స్వచ్ఛతాహీసేవాలో భాగంగా గడ్డి, చెత్తాచెదారం తొలిగించారు. కార్యక్రమంలో మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేశ్, సదానందం, ఈఈ శ్రీకాంత్, టీపీవో శ్రీధర్, టీపీబీవో దీపికా, సీనియర్ అసిస్టెంట్లు వాణి, భాస్కర్, శ్రీనివాస్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

స్వచ్ఛత ప్రతీ ఒక్కరి బాధ్యత

గంగాధర: స్వచ్ఛత ప్రతీ ఒక్కరు బాధ్యతగా భావించాలని, నిత్య జీవితంలో భాగం కావాలని ఎంపీడీవో దమ్మని రాము సూచించారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో జిల్లా యూనిసెఫ్ స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చౌరస్తా వద్ద పారిశుధ్య కార్మికులను సన్మానించారు. నిత్యావసర వస్తువులు అందజేశారు. అనంతరం చెత్త తొలిగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని కిచెన్ గార్డెన్, వర్మీ కంపోస్టు లేబొరేటరీ, భోజన ప్లేట్ల నిర్వాహణ తీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ జిల్లా సమన్వయ కర్త కిషన్‌స్వామి, ఎంపీవో గౌరి రమేశ్, స్వచ్ఛభారత్ ప్రతినిధి రమేశ్, హెచ్‌ఎం, కార్యదర్శి గంగాధర సాయిలు, మమత, కారోబార్ తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గంగాధర: బూర్గుపల్లి చౌరస్తాలో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ నాయకుల హర్షం

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండ నుంచి గంగాధర మండలం బూర్గుపల్లి మీదుగా మల్యాల మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి చేశారని హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు గురువారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆర్నకొండ, రాగంపేట, రెవెల్లి, పెద్దకూర్మపల్లి గ్రామాల ప్రజలు పాలాభిషేకం చేశారు.

గంగాధర: డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయటం పట్ల మండలంలోని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బూర్గుపల్లి చౌరస్తాలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తిరుమల్ రావు, తోట కరుణాకర్, పార్టీ మండల అధ్యక్షుడు పురమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, బూర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.